# కుచేలోపాఖ్యానం

**వివరించిన ప్రముఖ సంఘ సేవకులు హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్ గౌడ్......**

**వుదయం న్యూస్**
**శివ్వంపేట ఆగస్ట్ 28...**



మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రంలో నేడు దత్తాత్రేయ మహాస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అంతరం ప్రముఖ సంఘ సేవకులు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ పెద్దగోని జిన్నారం శివకుమార్ గౌడ్ ఇక్కడికి విచ్చేసిన భక్తులతో ఆయన శ్రీకృష్ణ భగవానుడు కుచేలుని స్నేహం గురించి ఇలా వివరించారు.చిన్నప్పుడు గురుకులంలో ఉంటూన్నప్పుడు కృష్ణుడు కుచేలుడనే బ్రాహ్మణకుమారునితో మంచి స్నేహం చేసుకున్నాడు. ఆ తరువాత కృష్ణుడు ద్వారకలోను, కుచేలుడు తన పల్లెలోనూ పెరిగి పెద్దయ్యారు. కుచేలుడు నిజమైన బ్రాహ్మణుడిలా ధనార్జన మీద ఆశ లేకుండా, పరమ భాగవతోత్తముడిగా గృహస్థాశ్రమం సాగించుకుంటున్నాడు. అతని భార్య ఉత్తమురాలు. పతికి అన్నివిధాలా అనుకూలంగా నడుచుకుని బ్రతుకుతోంది.

**కుచేలుడికి సపర్యలు చేస్తున్న శ్రీకృష్ణుడు**

ఆ దంపతులు యెంతో దారిద్ర్యం అనుభవిస్తూ, చివరికి బ్రతుకే కటకటలాడ వస్తే, పాపం, ఆ యిల్లాలు ఒకనాడు భర్తతో, "మీరెప్పుడూ మీ మిత్రుడు కృష్ణుని గురించి చెపుతూ ఉంటారే? అతనో గొప్ప ప్రభువు కదా? ఐశ్వర్యవంతుడు. అతనిని అడిగితే, కాదనక తప్పక సహాయం చేయగలడు. దానితో మన దారిద్ర్యబాధ తీరి కాస్త సుఖంగా ఆకలన్నది యెరుగకుండా జీవిస్తాం. అయనని వెళ్లి కలుసుకోరాదూ?" అని యెంతో దీనంగా వేడుకుంది. కుచేలుడు తనలో తాను, 'ధనమేమి దొరకక పోయినా, యీ నెపంతో నైనా చాలాకాలం తరువాత నా స్నేహితుడిని చూసి ఆనందించే అవకాశం లభిస్తుంది" అని ఆలోచించి, "సరే, అలాగే" అన్నాడు. ద్వారకకి వెళ్లామని సిద్ధమవుతూ, 'నా నేస్తానికి తీసుకు వెళ్లడానికి మనయింట్లో యేమైనా ఉందా?" అని కుచేలుడు భార్యని అడిగాడు. ఆమె, ఆ రోజునే యాచించి తీసుకువచ్చిన అటుకులు నాలుగు పిడికెళ్లు, కుచేలుని అంగవస్త్రంలో ముడికట్టింది.సంతోషంగా ద్వారక యెప్పుడు వస్తుందా, యెప్పుడు నేస్తాన్ని చూస్తానా అని కుచేలుడు అడుగులు వేయసాగాడు.

ద్వారకలో మూడు ప్రహారీగోడలు దాటి కృష్ణుడు తన భార్యలకి నిర్మించిన భవనాల దగ్గరకు వెళ్లి, కుచేలుడు అందులోని ఒక భవనంలోకి ప్రవేశించాడు. అది రుక్మిణి భవనం.దూరం నుంచి తన స్నేహితుని చూసి కృష్ణుడు లేచి, రెండు చేతులూ ముందుకు చాచి వెళ్లి, కుచేలుని కౌగిలించుకున్నాడు. కుచేలుడిని లోనికి తీసుకుపోయి, అసనమిచ్చి, దీపధూపాలతో నివాళించి సాదరంగా స్వాగతం పలికాడు.

కుచేలుడు, చిక్కి శల్యంలా మురికిగుడ్డలతో చూడ బిచ్చగాడిలా ఉన్నాడు. అతనికీ, ముల్లోకాలకు అధిపతి అయిన కృష్ణునికీ యేమంత స్నేహం అని అంతఃపుర వాసులంతా ఆశ్చర్యపోయారు.కుశల ప్రశ్నలయ్యాక, చిన్ననాటి గురుకులం కబుర్లు చెప్పుకుంటూ ఆ యిద్దరు మిత్రులూ మురిసిపోయారు. కొంచెం సేపయ్యాక నవ్వుతూ, "మిత్రమా, నాకోసం యేం తెచ్చేవేమిటి?" అని కృష్ణుడు కుచేలుని అడిగాడు. కుచేలుడు అటుకుల మూట పట్టుకుని, 'ఇంతటి ఐశ్వర్యవంతుడి కిదేనా తేగలిగేను' అని సిగ్గుతో తలవంచుకున్నాడు. అది చూసి కృష్ణుడు, ఆ అటుకుల మూటని తీసుకుంటూ, "భక్తితో నాకు పత్రమర్పించినా చాలు. లేదంటే యేమి తెచ్చినా నాకు నచ్చదు" అని ఆ మూట విప్పి, రుక్మిణితో, "చూసావా, ఎంత అప్యాయంగా నాకిష్టమని అటుకులు తీసుకొచ్చాడో అని చెప్తూ, అందులోంచి ఓ పిడికెడు అటుకులు నోట్లో వేసుకున్నాడు. బాగున్నాయని తల ఆడించి, మరో పిడికెడు వేసుకోబోయాడు, తన నోట్లో. అప్పుడు రుక్మిణి, 'ఒక్క పిడికెడు నీకిచ్చినందుకే నీ మిత్రుడికి యిహంలోనూ, పరంలోనూ సకలసంపదలూ కలుగుతాయి. చాలు" అని మరి వద్దని కృష్ణుడికి చెప్పగా, సరే అని ఊరుకున్నాడు. ఆ రాత్రికి కృష్ణుని మందిరంలో సంతుష్టిగా భోజనం చేసి స్వర్గసుఖం పొందినట్లు హయిగా మెత్తని పరుపుల మీద కుచేలుడు నిదురించాడు. తెల్లవారగానే కుచేలుడు సెలవు తీసుకుంటానంటే, అతనితో కృష్ణుడు కొంతవరకూ వెళ్లి సాగనంపేడు.ఇంటికి వస్తూ, తోవలో, "అరెరే, ఆ పరమసంతోషంలో మా ఆవిడ మరీమరీ చెప్పినది కృష్ణుని అడుగనే లేదు. ఐనా, ఎలా నోరు విప్పి, నాకేమైనా సర్దిపెట్టు అని అడుగను? ఆ మహాత్ముని చూడగలిగిన భాగ్యమే చాలు. ఎందరు నోచుకోగలరు ఆ భాగ్యానికి?" అని తృప్తిగా అడుగులు వేసాడు. ఇంటి దరిదాపులకి చేరుకున్నాక, అక్కడ అంతా కొత్తగా కనిపించింది. అంత పెద్ద భవనం తన పల్లెలో యెన్నడూ చూడనే లేదు. ఆశ్చర్యంగా అలా కళ్లప్పగిస్తూ, వస్తూండగా నౌకరులు ముందుకు వచ్చి, " దయచేయండి స్వామీ" అని అ భవనంలోకి కుచేలుని తీసుకుని పోయారు. లోనికి వెళ్లగానే, ఆభరణాలతో అలంకరించుకుని అతని భార్య యెదురై, "స్వామీ! దయచేయండి" అని రత్నమాణిక్యాలతో దేదీప్యమానంగా వెలుగుతూన్న ఆ ఐశ్వర్య నిలయం లోనికి తీసుకుని వెళ్లింది. కాస్త తేరుకున్నాక కుచేలుడికి అదంతా ఆ కృష్ణపరమాత్ముని అనుగ్రహమే అని అర్థమయింది. అడుగకపోయినా యిచ్చే ఆ దాతకి, చిన్ననాడెంతో సఖ్యంగా ఉండేవాడో, అంతకంటే యెక్కువ మక్కువతో ఆదరించిన తన స్నేహితునికి, కుచేలుడు నమస్కరించాడు.కృష్ణుడు ప్రసాదించిన ఐహిక భోగభాగ్యాలని అనుభవిస్తున్నా, వాటియందు మోహమే లేకుండా, నిరంతరమైన భక్తితో కృష్ణుని మ్రొక్కుతూ, కుచేలుడు తన జీవితమంతా గడిపాడు. ఆ తరువాత దేవదేవుని పరమపదం చేరుకున్నాడు అని వివరించారు. ఇక్కడ విచ్చేసిన భక్తులు శ్రద్ధగా విని చాలా బాగా వివరించారని . శ్రీ గురుపిఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు..వేగవంతంగా చేయండి

**మహబూబ్‌నగర్ ఆగస్టు 28**
**(వుదయం ప్రతినిధి)**

జిల్లాలో వివిధ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో(కె .జి బి.వి) నాబార్డ్ (NABARD) నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.నాబార్డ్ నిధుల కింద మంజూరైన పనుల పురోగతిపై శుక్రవారం అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సంబంధిత అధికారులతో కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ నుండి వెబెక్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మండలాల వారిగా వివిధ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల(కె .జి బి.వి)లో నాబార్డ్ నిధులతో విద్యా సంక్షేమ మౌలిక వసతుల సంస్థ ద్వారా చేపట్టిన అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్ లు, కిచెన్ షెడ్లు, మరుగు దొడ్లు, ప్రహరీ గోడల నిర్మాణం, తదితర మరమ్మతు పనుల ప్రస్తుత స్థితిగతులను అదనపు కలెక్టర్ పనుల వారీగా సమీక్షించారు.నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన సాంకేతిక ప్రమాణాలు, నాణ్యతా ప్రమాణాలు, పనుల షెడ్యూల్‌ను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నిర్ణీత గడువులోగా అన్ని పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే క్షేత్రస్థాయిలో పనులను తరచూ పరిశీలించి, పనుల నాణ్యత, వేగం, ప్రణాళికాబద్ధమైన అమలును నిర్ధారించాలని సూచించారు. పనుల అమలులో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు.నాబార్డ్ నిధులతో చేపడుతున్న పనులు పూర్తయిన తర్వాత విద్యార్థులకు, ముఖ్యంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల విద్యార్థులకు మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని, అందువల్ల పనుల పూర్తి విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సూచించారు. సమావేశంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల (KGBV) డి. జి.సి.ఓ, స్పెషల్ ఆఫీసర్లు (SOs), EWIDC ఈఈ, ఏఈలు పాల్గొన్నారు.



# కొత్త పెన్షన్ల మంజూరుకు అర్హులైన వారు ఆగస్టు 31లోగా దరఖాస్తు చేసుకోవాలి

**అదనపు కలెక్టర్ పాండు**
**సంగారెడ్డి, ఆగస్టు 28:--వుదయం**



ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న చేయూత సామాజిక భద్రత పింఛన్ల పథకం-2026 కింద అర్హులైన వారికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు అదనపు కలెక్టర్ పాండు తెలిపారు.ఇందుకు సంబంధించిన పోస్టర్, బ్యానర్, కరపత్రాలను శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ పాండు, జిల్లా పరిషత్ సీఈఓ జానకిరెడ్డి, డీఆర్‌డీఏ అదనపు పీడీ సూర్యారావుతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ..జిల్లాలోని అర్హులైన వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, రక్త సంబంధిత దివ్యాంగులు,
కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులకు ప్రభుత్వం చేయూత సామాజిక భద్రత పింఛన్లను అంది
స్తోందన్నారు. కొత్తగా పెన్షన్ పొందేందుకు అర్హత ఉన్న వారు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వితంతువులు
18 సంవత్సరాలు పైబడి,
భర్త మరణ ధృవీకరణ పత్రం కలిగి ఉండాలి.

**ఒంటరి మహిళలు:**
18 సంవత్సరాలు పైబడి
భర్తతో విడిపోయి/వదిలివేయబడి కనీసం ఒక సంవత్సరం పూర్తయిన వారు అర్హులని,
గ్రామీణ ప్రాంతాల్లో 30 సంవత్సరాలు, పట్టణ ప్రాంతాల్లో 35 సంవత్సరాలు పైబడిన అవివాహితులు అర్హులని తెలిపారు.

దివ్యాంగులు
దివ్యాంగులకు
వయస్సుతో సంబంధం లేకుండా అర్హత ఉంటుంది.
SADAREM/UDID ధృవీకరణ ద్వారా కనీసం 40 శాతం వైకల్యం ఉండాలి. (51 శాతం వినికిడి లోపం ఉన్నవారికి )

**రక్త సంబంధిత దివ్యాంగులు :**
తలసేమియా, సికిల్ సెల్ డిసీజ్, హీమోఫీలియా వ్యాధులతో బాధపడుతున్న వారు.
సదరం /UDID ధృవీకరణ ఉండాలని తెలిపారు.

**కల్లుగీత కార్మికులు:**
50 సంవత్సరాలు పైబడి,
కల్లుగీత కార్మికుల సహకార సంఘ సభ్యత్వం ఉండాలని,
ఎక్సైజ్ శాఖ ధృవీకరణ అవసరమని స్పష్టం చేసారు.

**చేనేత కార్మికులు:**
50 సంవత్సరాలు పైబడిన వారు అర్హులని,
చేనేత, జౌళి శాఖ ధృవీకరణ ఉండాలని తెలిపారు.

**ఫైలేరియా బాధితులు:**
గ్రేడ్-II, గ్రేడ్-III ఫైలేరియా వ్యాధి గ్రస్తులు.

అర్హులైన వారు సంబంధిత గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు/మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పట్టణ ప్రాంతాల్లో వార్డు అధికారులు/పురపాలక కమిషనర్లు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు.
అలాగే https://cheyutha.telangana.gov.in□ వెబ్‌సైట్‌లోని "Cheyutha Application Forms" బటన్ నొక్కి దరఖాస్తు ఫారాలను పొందవచ్చని తెలిపారు.
అర్హులైన ప్రతి వితంతువు, ఒంటరి మహిళకు దరఖాస్తు చేసుకునే విధంగా మహిళా సమాఖ్యల సహకారంతో దరఖాస్తు ప్రక్రియ మరియు అవసరమైన ధృవపత్రాల విషయంలో సహాయం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.
కొత్తగా పెన్షన్ పొందేందుకు అర్హులైన వారు ఈనెల 31 లోగా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ పాండు కోరారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం ప్రయోజనం అందేలా విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

# శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో శ్రావణ పౌర్ణమి పూజలు

**మల్దకల్ ఆగస్టు 28**
**(వుదయం కరస్పాండెంట్)**



ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ శుద్ధ పౌర్ణమి సందర్భంగా రథోత్సవం, స్వామి వారి కళ్యాణం, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. మల్దకల్ గ్రామానికి చెందిన దామ శంకరయ్య పార్వతమ్మ దంపతులు 2012లో శ్రీ తిమ్మప్ప స్వామికి టేకు చెక్కతో రథం తయారు చేయించి స్వామివారికి అందజేయగా స్వామి సేవలో నేటి వరకు రథం కొనసాగుతూ దేవాలయానికి ఆదాయం కలిగిస్తున్నది. భక్తులు స్వామి వారి రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీ కాగా శ్రావణ పౌర్ణమి రోజు దాతలు పార్వతమ్మ శంకరయ్య రథోత్సవం నిర్వహించడం జరుగుతున్నది. అందులో భాగంగా శ్రావణ పౌర్ణమి శుక్రవారం రోజు రథోత్సవం వారి కుటుంబ సభ్యులు భక్తుల సమక్షంలో జరగగా దేవాలయ వ్యవస్థాపక వంశీయుడు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో రథం దాత శంకరయ్య పార్వతమ్మలను, వారి కుటుంబ సభ్యులను స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు.

**శ్రీ తిమ్మప్ప స్వామి కళ్యాణం..**

శ్రావణ శుద్ధ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం శ్రీ తిమ్మప్ప స్వామి కళ్యాణాన్ని వేద పండితులు, అర్చకులు, వాల్మీకి పూజారుల మధ్య ఘనంగా నిర్వహించారు. రథం దాత శంకరయ్య పార్వతమ్మ దంపతులు, గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్ దంపతులు, అక్కల రమాదేవి, గద్వాల రాఘవేంద్ర లు కళ్యాణం జరిపించగా వారికి స్వామివారి శేష వస్త్రం తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలి

**అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదయ్యేలా చర్యలు**
**పారదర్శకమైన, తప్పులు లేని ఓటరు జాబితా రూపకల్పనే ఎస్ఐఆర్ లక్ష్యం**
**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల ఆగస్టు 28**
**(వుదయం కరస్పాండెంట్)**



జోగులాంబ గద్వాల జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లందరికీ నోటీసులు పంపిణీ చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. జిల్లాలోని 79గద్వాల, 80అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటరు జాబితాలో చోటు కల్పించడంతో పాటు, ఎలాంటి తప్పులు లేని పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించడమే ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.ఎస్ఐఆర్‌లో భాగంగా ఈనెల 27న జిల్లావ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు నిర్వహించి, పోలింగ్ స్టేషన్ల వారీగా ముసాయిదా ఓటరు జాబితాలోని వివరాలు, నోటీసుల పంపిణీ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు, ఇతర ఎన్నికల అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారంతో ప్రక్రియను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారని వివరించారు.జిల్లాలోని మొత్తం 594 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 1,49,281 నోటీసులు జనరేట్ చేయగా, ఇప్పటివరకు 11,385 నోటీసులు పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇంకా 1,37,896 నోటీసులు పంపిణీ చేయాల్సి ఉండగా, జిల్లావ్యాప్తంగా నోటీసుల పంపిణీ 7.63 శాతంగా నమోదైనట్లు పేర్కొన్నారు. గద్వాల అసెంబ్లీ నియోజకవర్గంలో 303 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 78,338 నోటీసులు జనరేట్ చేయగా, ఇప్పటివరకు 4,445 నోటీసులు పంపిణీ చేశారు. అలంపూర్ నియోజకవర్గంలో 291 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 70,943 నోటీసులు జనరేట్ చేయగా, 6,940 నోటీసులు పంపిణీ చేసినట్లు తెలిపారు. మండలాల వారీగా చూస్తే కేటీ దొడ్డి 23.62 శాతంతో అత్యధిక నోటీసుల పంపిణీ నమోదు చేయగా, ఇటిక్యాల 16.30 శాతం, ఎర్రవల్లి 14.42 శాతం, ఐజ 12.33 శాతంతో తదుపరి స్థానాల్లో ఉన్నాయని కలెక్టర్ వివరించారు. గ్రామ, వార్డు సభల ద్వారా ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించడంతో పాటు, నోటీసులు అందుకున్న ప్రతి అర్హత కలిగిన ఓటరు తన ఓటు హక్కును కాపాడుకునేందుకు అవసరమైన పత్రాలను సమర్పించి ఎన్నికల అధికారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు. నిర్దేశిత తేదీల్లో ఎన్నికల సంఘం సూచించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదైనా సమర్పిస్తూ హియరింగ్‌కు హాజరు కావాలని సూచించారు.
పెండింగ్‌లో ఉన్న నోటీసుల పంపిణీని వేగవంతం చేసి, పోలింగ్ స్టేషన్ల వారీగా పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, సూపర్‌వైజర్లు, బీఎల్ఓలను ఆదేశించినట్లు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన కంతారెడ్డి తిరుపతిరెడ్డి

**మెదక్ జిల్లా వుదయం**



నిజాంపేట మండలం నస్కల్ గ్రామానికి చెందిన మెట్టు విజయలక్ష్మి-సిద్ధిరాములు దంపతుల నూతన గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కంటరెడ్డి తిరుపతిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారై ప్రత్యేక పూజలు చేపట్టారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా సిద్ధరాముల సతీమణి విజయలక్ష్మి, వారి కుటుంబ సభ్యులు కలిసి కంటారెడ్డి తిరుపతిరెడ్డి,కి శాలువాతో సన్మానించి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.
బచ్చు రాజు పల్లి గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన కాంటా రెడ్డి తిరుపతిరెడ్డి.నిజాంపేట మండల పరిధిలోని బచ్చురాజు పల్లి గ్రామంలో గ్రామానికి చెందిన గంగమ్మ ఆంజనేయులు అనారోగ్యం కారణంగా అతని పరామర్శించి 10వేలను అందించారు. అలాగే ఇటీవల గ్రామంలో రోడ్డు ప్రమాదం, అనారోగ్యంతో మరణించిన 1 . సుం చు స్వా మి , 5 వే లు , 2.దుర్గోల నీలయ్య,5వేలు 3.,సుంచు ప్రేమ్ రావు 5వేలు,4.బోడబట్ల మల్లయ్య,కు 5వేలను అందించి వారి కుటుంబాలకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో కల్వకుంట సర్పంచ్ అందె కొండల్‌రెడ్డి, ఏడుపాయల ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బాలా గౌడ్,మండల యూత్ అధ్యక్షుడు మావురం రాజు, చలమేటి నాగరాజు,లచ్చపేట రాములు గౌడ్, వార్డు సభ్యుడు పంపరి నగేశ్, తాడెం మల్లేశం, రాజు నాయక్,నరేందర్ నాయక్ సుభాష్ నాయక్, ఎల్లం యాదవ్,మంగలినర్సింలు, ఉపసర్పంచ్ రాజశేఖర్,గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులుశ్రీనివాస్,
వార్డ్ మెంబెర్స్ బాలమల్లేశం,మల్లేశం, రాజు,స్వామి,రాజు,లింగం,సుధాకర్, ప్రభాకర్, రామచంద్రం, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రూ.1.13 కోట్ల కాపర్ దొంగసొత్తు స్వాధీనం

**ఒక నిందితుడి అరెస్ట్.. సీసీఎస్, మునిపల్లి, సదాశివపేట పోలీసుల సమన్వయంతో కేసు ఛేదన**
**సంగారెడ్డి, ఆగస్టు 28:వుదయం:**




కాపర్ ముడి పదార్థం దోపిడీ కేసును సంగారెడ్డి జిల్లా పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఒక నిందితుడిని అరెస్ట్ చేసి, రూ.1.13 కోట్ల విలువైన 123 బ్యాగుల కాపర్ ముడి పదార్థాన్ని స్వాధీనం చేసుకున్నారు. నేరానికి ఉపయోగించిన రెండు వాహనాలతో పాటు దోపిడీకి గురైన ఈచర్ వాహనాన్ని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.
ఈ నెల 18/19వ తేదీ అర్ధరాత్రి హైదరాబాద్ ముషీరాబాద్‌లోని సన్‌లైట్ మెటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి ముంబై/అమర్‌నాథ్‌కు 171 ప్లాస్టిక్ బ్యాగుల్లో కాపర్ ముడి పదార్థాన్ని తరలిస్తున్న ఈచర్ వాహనాన్ని మునిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎన్‌హెచ్ 65పై నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు అడ్డగించారు. డ్రైవర్ సైఫూన్‌ను కత్తులతో బెదిరించి కారులో ఎక్కించుకుని ఆరూర్ పరిధిలో వదిలివేశారు. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన మునిపల్లి పోలీసులు ఈచర్ వాహనంలోని జీపీఎస్ ఆధారంగా వాహనాన్ని గుర్తించారు. తనిఖీ చేయగా 48 బ్యాగుల కాపర్ మాత్రమే ఉండగా, 123 బ్యాగులు చోరీకి గురైనట్లు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.
జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు సీసీఎస్ సంగారెడ్డి, మునిపల్లి, సదాశివపేట పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక, శాస్త్రీయ ఆధారాలు, వాహనాల కదలికలు, టోల్‌గేట్ సమాచారాన్ని విశ్లేషిస్తూ దర్యాప్తు కొనసాగించారు.ఈ క్రమంలో ఈ నెల 27న అనుమానిత డీసీఎం వాహనం TG12T9240 కంకోల్ టోల్‌గేట్ దాటి జహీరాబాద్ వైపు వెళ్తున్నట్లు గుర్తించిన పోలీసులు దిగ్వాల్ గ్రామం సమీపంలో వాహనాన్ని అడ్డుకుని తనిఖీ చేశారు. వాహనంలో ఉన్న A2 షేక్ సబీర్ షరీఫ్‌ను అదుపులోకి తీసుకున్నారు.విచారణలో సబీర్ షరీఫ్ తన ప్రమేయాన్ని అంగీకరించడంతో పాటు A1 సోహెల్‌తో పాటు మరో 10 నుంచి 11 మంది ఈ నేరంలో పాల్గొన్నట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. చోరీ చేసిన కాపర్‌ను తరలించేందుకు TG12T9240 డీసీఎం, TS08UH8812 అశోక్ లేలాండ్ దోస్త్ వాహనాలను ఉపయోగించినట్లు విచారణలో వెల్లడైంది. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు చోరీకి గురైన 123 బ్యాగుల కాపర్ ముడి పదార్థాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు నేరానికి ఉపయోగించిన డీసీఎం, అశోక్ లేలాండ్ దోస్త్ వాహనాలు, చోరీకి గురైన ఈచర్ వాహనం MH13DQ5107లో మిగిలిన 48 బ్యాగుల కాపర్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న కాపర్ ముడి పదార్థం మొత్తం విలువ సుమారు రూ.1.13 కోట్లు.
అరెస్టైన నిందితుడు షేక్ సబీర్ షరీఫ్ (26) సికింద్రాబాద్‌లోని వార్సిగూడకు చెందిన డ్రైవర్‌గా పోలీసులు తెలిపారు. కేసులో మిగిలిన నిందితుల కోసం దర్యాప్తు కొనసాగుతోంది.
సమాచారం అందుకున్న వెంటనే జీపీఎస్ ఆధారంగా వాహనాన్ని గుర్తించడం, సాంకేతికశాస్త్రీయ ఆధారాలను విశ్లేషించడం, వాహనాల కదలికలు, టోల్‌గేట్ సమాచారాన్ని పరిశీలిస్తూ కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన సీసీఎస్, మునిపల్లి, సదాశివపేట పోలీసు బృందాలను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ అభినందించారు.

# జోగులాంబ సన్నిధిలో ఫోన్లకు చెక్: రీల్స్ చేస్తే కటకటాలకే!

**ఫోటోలు తీస్తే తాట తీస్తాం: ఈఓ వార్నింగ్!**
**అలంపూర్ ఆగస్టు 28**
**(వుదయం కరస్పాండెంట్)**



ఐదో శక్తిపీఠం అలంపూర్ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానంలో కొందరు భక్తులు, పోకిరీల తీరుపై ఆలయ యంత్రాంగం ఉక్కుపాదం మోపింది. పవిత్రమైన అమ్మవారి సన్నిధిని రీల్స్, ఫోటో షూట్లకు అడ్డాగా మార్చేస్తున్న భక్తుల ఆగడాలకు అడ్డుకట్ట వేస్తూ దేవస్థానం సంపూర్ణ నిషేధం విధించింది. ఆలయంలోకి మొబైల్ ఫోన్లు, కెమెరాలను తీసుకురా వడంపై పూర్తిగా బ్యాన్ విధిస్తూ దేవాదాయ శాఖ సంచలన నిర్ణయం తీసుకుంది.

**ఎంతటి తోకలైనా కత్తిరిస్తాం!**

ఈ నిబంధ నల నుంచి ఎవరికీ మినహాయింపు లేదని ఆలయ అధికారులు ఘాటుగా హెచ్చరించారు. "మేము వీఐపీలం.. మేము మీడియా ప్రతినిధులం" అని రూల్స్ బ్రేక్ చేయడానికి చూస్తే ఊరుకునేది లేదని తేల్చిచెప్పారు. సాధారణ భక్తుల నుంచి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వరకు ప్రతి ఒక్కరూ ఈ ఆంక్షలకు తలొగ్గాల్సిందేనని కఠిన ఆదేశాలు జారీ చేశారు.

**ఉల్లంఘిస్తే ఉపేక్షించేదే లేదు!**

దర్శన సమయాల్లో ఫోన్లు పట్టుకుని హంగామా చేస్తూ ఆలయ పవిత్రతను రచ్చకీడ్చే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని దేవాదాయ శాఖ హెచ్చరించింది. "శక్తిపీఠం అంటే షూటింగ్ స్పాట్ కాదు.. ఆధ్యాత్మిక నిలయం. ఆలయ ఆచారాలను కాలరాస్తూ పవిత్రతకు భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదు" అని ఆలయ ఈఓ అత్యంత తీవ్రమైన భాషలో హెచ్చరించారు. భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకే ఈ నిర్ణయమని, ప్రతి ఒక్కరూ కచ్చితంగా సహకరించాలని స్పష్టం చేశారు.

# ఆన్ లైన్ బుకింగ్ పక్కన పెట్టి బ్లాక్ టికెట్ల దందా

**పేట థియేటర్ లో వసూల్ రాజా ఇష్టారాజ్యం...!!**
**నారాయణపేట ఆగస్టు28**
**(వుదయం ప్రతినిధి)**



సినిమా ప్రేక్షకులకు.. ఆన్ లైన్ టికెట్ బుకింగ్ పెట్టి బ్లాక్ టికెటింగ్ దందాతో.. వసూల్ రాజా ప్రేక్షకులని ఇబ్బంది పెడుతున్న సంఘటన నారాయణపేట పట్టణంలోని థియేటర్ లో కొత్త సినిమాలు విడుదల అయినప్పుడల్లా ఈ సంఘటన జరుగుతుంది. ఇరుముడి సినిమా ప్రస్తుతం రికార్డులు బద్దలు కొడుతున్న విషయము ప్రేక్షకులకు తెలిసిందే. దీనికోసం ప్రేక్షకులు థియేటర్ వైపు బారులు తీరుతున్నారు. కానీ కొంత మందికి ఆన్లైన్ టికెట్లను ఇచ్చిన మరికొన్ని టికెట్లను ఆపివేసి వాటిని పార్కింగ్ సిబ్బంది, గేటు కీపర్ లతో అమ్మి వేస్తున్నట్లు ప్రేక్షకులు ఆరోపిస్తున్నారు. ఇందులో భాగంగా మార్నింగ్ షో లో కొన్ని టికెట్లను బ్లాక్ లో అమ్మి వేస్తున్నప్పుడు కొంతమంది వాటిని తీసుకొని సదరు వసూల్ రాజా దగ్గరకు వెళితే వాటిని తాను ఇవ్వలేదని వారికి సమాధానం ఇచ్చారు. పార్కింగ్ దగ్గర ఓ వ్యక్తి దీనిని అమ్ముతున్నట్లు సదరు వసూల్ రాజాకు చెప్పడంతో సమాధానం చెప్పకుండా అక్కడి నుండి వెళ్ళిపోయారు. ఇరుముడి సినిమా చూసేందుకు వివిధ గ్రామాల నుండి మహిళలు పిల్లలతో మార్నింగ్ షో నుండి అక్కడ టికెట్ల కోసం ఎదురుచూశారు.కానీ మధ్యాహ్నము సైతం వారికి టికెట్లు దొరకక పోవడంతో బ్లాక్ లో అమ్ముతున్న వ్యక్తిని అడిగి పట్టుకోవడంతో వాటిని వసూలు రాజా ఇచ్చారని సమాధానం ఇచ్చారు. ఆన్ లైన్ టికెట్లను బందు చేసి బ్లాక్ లో టికెట్లను విక్రయిస్తున్న సదరు వసూల్ రాజా పై థియేటర్ యాజమాన్యం చర్య తీసుకోవాలని ప్రేక్షకులు కోరుతున్నారు.

# రాఖీ పౌర్ణమి సందర్భంగా కలెక్టర్‌కు రాఖీలు కట్టిన బాల సదనం చిన్నారులు



**గద్వాల ఆగస్టు 28**
**(వుదయం కరస్పాండెంట్)**

జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌ను రాఖీ పౌర్ణమి సందర్భంగా బాల సదనం చిన్నారులు శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో కలిసి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు చూపించిన ప్రేమ, ఆప్యాయత తనను ఎంతో ఆనందానికి గురిచేశాయని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. వారితో కలిసి రాఖీ పౌర్ణమి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. బాల సదనం చిన్నారుల చదువు, ఆరోగ్యం, సంక్షేమం కోసం ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందని తెలిపారు.చిన్నారులు కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం బాల సదనం చిన్నారులకు కలెక్టర్ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీఓ నర్సింహులు, సూపరింటెండెంట్ వెంకటేశ్వరి, పీఓఐసీ ఇన్‌చార్జ్ సురేష్, బాల సదనం చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరూ వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ కుంటలను ఏర్పరుచుకోవాలి

**అదనపు కలెక్టర్**
**మహబూబ్‌నగర్ ఆగస్ట్ 28**
**( వుదయం ప్రతినిధి)**

రైతులందరూ వ్యవసాయ క్షేత్రాల్లో 'వ్యవసాయ కుంటలు' నిర్మించుకోవాలనీ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక తెలిపారు.నవాబ్‌పేట మండలం రాంసింగ్ తండాలో ఆయన శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా తండా పరిధిలో నిర్మించిన వ్యవసాయ కుంటలను కుంటలను ఆయన స్వయంగా పరిశీలించారు.
అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... రైతులు తమ వ్యవసాయ భూముల్లో తప్పనిసరిగా వ్యవసాయ కుంటలను నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం ద్వారా నీటి సంరక్షణతో పాటు భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని ఆయన తెలిపారు. పంటల సాగు సమయాల్లో లేదా వర్షాభావ (ఎండల) పరిస్థితులు ఏర్పడినప్పుడు ఈ నీరు నీటిపారుదలకు ఎంతో ఉపయోగపడుతుందని, దీనివల్ల పంట దిగుబడి పెరిగి రైతులకు ఆర్థికంగా మేలు జరుగుతుందని వివరించారు.ఈ పర్యటనలో భాగంగా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ స్థానిక రైతులతో కలిసి రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. రైతులు ఆయనకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.



# అనుబంధాలకు ప్రతీక రాఖీ పండుగ

**మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి**

**నాగర్‌కర్నూల్, ఆగస్టు 28 (వుదయం ప్రతినిధి):**



రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని నాగర్‌కర్నూల్ మాజీ శాసనసభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డికి ఆయన సోదరి ఇందిర రాఖీ కట్టారు.ఈ సందర్భంగా మర్రి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతిలో అనుబంధాలకు ప్రథమ ప్రాధాన్యత ఉందని, అన్నా చెల్లెలు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి రాఖీ పౌర్ణమి నిదర్శనమన్నారు.రాఖీ పండుగ శుభ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల ప్రతిరూపానికి నిదర్శనం రక్షాబంధన్

**జహీరాబాద్ వుదయం**



అన్నా చెల్లెళ్లకు అక్క తమ్ముళ్లకు అనురాగ బంధానికి అపురూప వేడుకల రక్షాబంధన్ హిందూ సాంప్రదాయ పండుగలు అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్నది రాఖీ పౌర్ణమి రక్ష అనగా సంరక్షణ అని అర్థం శుక్రవారం రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని జహీరాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా రాఖీ పౌర్ణమి వేడుకలు ప్రజలు ఘనంగా నిర్వహిం చుకున్నారు. బంధువులు కుటుంబ సభ్యులతో ఇంటింటా సందడిగా గడిపారు. ఆదివారం నుంచే వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులతో రోడ్లు బస్టాండ్లు రద్దుగా మారాయి రాఖీలు స్వీట్లు కొనుగోళ్లతో మార్కెట్లు కిటకిటలాడాయి ఆడపడుచులు పుట్టింటికి చేరుకొని తమ సోదరులకు ప్రేమతో కలకాలం సంతోషంగా జీవించాలని ఆకాంక్షిస్తూ రాఖీలు కట్టి దీవించారు. దీనికి ప్రత్యేక గా సోదరులు నూతన వస్త్రాలు బహుమతులుగా కానుకలుగా అందజేశారు.

# ఘనంగా రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు వైయస్ రెడ్డి జన్మదిన వేడుకలు



**వెల్దండ ఆగస్టు 28 (వు దయం )**

మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకులు రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు యన్నం శ్రీను వాస్ రెడ్డి జన్మదిన వేడుకలను అభిమానులు పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా ఎంఎం శ్రీనివాసరెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించి ఆయన కు కేకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు యన్నం భూపతిరెడ్డి ఆర్యవైశ్య మహాసభ జిల్లా మాజీ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా సంజీవ్ యాదవ్ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ ఉప సర్పంచ్ ఎర్ర శ్రీను ముదిరాజ్ కల్లు గీత సంక్షేమ సంఘం అధ్యక్షులు మట్ట మొదన్ గౌడ్ కార్మిక నాయకులు కృష్ణారెడ్డి వెంకటయ్య మల్లయ్య రమేష్ వెంకటేష్ మల్లేష్ ముదిరాజ్ తోపాటు తదితరులు ఉన్నారు.

# ఘనంగా రాఖి పౌర్ణమి వేడుకలు



**వెల్దండ ఆగస్టు 28 (వు దయం)**

మండల కేంద్రం తో పాటు పరిసర గ్రామాలలోరాఖి పౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనిద్దరం దేశానికి రక్ష అంటూ అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్లు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని మిఠాయిలు తినిపించుకుని ఆత్మీయతను చాటారు రాఖి పౌర్ణమి సందర్భంగా ప్రయాణికులతో బస్సులు క్రిక్కిరిసిపోయాయి.

# అక్రమాల అడ్డుకట్టకే డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులు




**అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం...**

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**జగిత్యాల ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)**

ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా పటిష్టంగా తీర్చిదిద్దడంతో పాటు అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తి స్థాయిలో అందించాలనే లక్ష్యంతో డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు మంగళవారం గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందన్నారు ధర్మపురి నియోజకవర్గంలో మొత్తం 80,873 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని గొల్లపల్లి మండలంలోని 34 రేషన్ షాపుల పరిధిలో 15,185 కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నామని తెలిపారు.

ధర్మపురి నియోజకవర్గంలో 80,873 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో పాటు గొల్లపల్లి మండలంలో 15,185 కుటుంబాలకు కార్డులు అందిస్తున్న నేపథ్యంలో ప్రతి అర్హ కుటుంబానికి కార్డు అందేలా అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధు సూదన్ డీఎస్ఓ జితేందర్ రెడ్డి ఎంఆర్ఓ మాజీద్ ఏఎంసీ చైర్మన్ సంతోష్ వైస్ చైర్మన్ స్థానిక సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు రేషన్ డీలర్లు లబ్ధిదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు.. పంటలు నష్టం కాకుండా చర్యలు తీసుకోవాలి

**మహబూబ్‌నగర్ ఆగస్ట్ 28 (వుదయం ప్రతినిధి)**



జిల్లాలో ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావం పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతులకు పంటల సాగుపై నిరంతరం అవగాహన కల్పిస్తూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సరైన సూచనలు, సలహాలు అందించాలని అన్నారు.

శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ నుంచి వ్యవసాయ శాఖ అధికారులతో ఎల్‌నినో పరిస్థితులు, వాతావరణ మార్పులు, వర్షపాతం, పంటల సాగు, పంటల ప్రస్తుత పరిస్థితి తదితర అంశాలపై అదనపు కలెక్టర్ వెబెక్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో నెలకొన్న వాతావరణ పరిస్థితులు, ఇప్పటి వరకు నమోదైన వర్షపాతం, మండలాల వారీగా వివిధ పంటల సాగు, పంటల ప్రస్తుత పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు తదితర వ్యవసాయ ఇన్‌పుట్‌ల లభ్యత, సరఫరా పరిస్థితిపై కూడా సమీక్షించారు.ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు సంభవించే అవకాశం ఉన్నందున పంటల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని మధుసూదన్ నాయక్ సూచించారు. మండలాల వారీగా పంటల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించి, రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు, సలహాలను సకాలంలో అందించాలని ఆదేశించారు.వాతావరణ మార్పులు, వాటి ప్రభావాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, పంటలకు నష్టం వాటిల్లకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను వివరించాలని అన్నారు. ఎల్‌నినో ప్రభావానికి గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ రైతుల సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని, అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన వ్యవసాయ ఇన్‌పుట్‌లు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సంరక్షణకు అవసరమైన చర్యలను చేపట్టాలని ఆదేశించారు.ఎల్‌నినో పరిస్థితుల కారణంగా వ్యవసాయ కార్యకలాపాలపై ప్రతికూల ప్రభావం పడకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రైతులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయాన్ని సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద నాయక్, మండల వ్యవసాయ అధికారులు (MAOs), వ్యవసాయ విస్తరణ అధికారులు (AEOs), తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూర్‌లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**22ఏ భూముల సమస్యపై పోరాటానికి సిద్ధం కావాలి: గూడెం మహిపాల్‌రెడ్డి**

**హరీశ్‌రావు సమావేశానికి భారీగా తరలిరావాలి..**

**వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (ఆగస్టు 28):**





రామచంద్రపురం మండలం కొల్లూర్ గ్రామంలోని BRG గార్డెన్‌లో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. 22ఏ భూముల సమస్యపై ప్రజలకు అండగా నిలిచి, సమస్య పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. ప్రజలకు సంబంధించిన భూముల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. అలాగే మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్‌రావు శనివారం పటాన్‌చెరువులో ఉన్న జిఎంఆర్ ఫంక్షన్ హాల్ కి రానున్నారని, 22ఏ భూముల సమస్యపై నిర్వహించే కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మహిపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాఖి పండుగ సందర్భంగా సోదరా భావంతో డబుల్ బెడ్ రూమ్ ఆడపడచులు రాఖీలు కట్టారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ మల్లేపల్లి సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, డివిజన్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, ఇంద్రారెడ్డి, శ్రీశైలం, ఉమేష్, గుడ్ల సాగర్, శ్రీపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాదయ్య, మాజీ ఎంపీటీసీ నర్సింహా, ఉప సర్పంచ్ వెంకట్రం రెడ్డి, బీఆర్ఎస్‌వీ చెన్నారెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నటుడు సుమన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన వీర అభిమాని బడే బాలరాజ్"

**కోహీర్ ఆగస్టు 28 (వుదయం ప్రతినిధి )**





ప్రముఖ నటుడు సుమన్ పుట్టినరోజు సందర్భంగా ఆయన వీర అభిమాని బడే బాలరాజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు., సుమన్ సమాజానికి సినీ రంగానికి చేసిన సేవలను కొనియాడారు. 40 ఏళ్లకు పైగా సినీ ప్రయాణంలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో హీరోగానే కాకుండా విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటనలో తన ప్రత్యేక ముద్ర వేశారు. సినిమాల్లోకి రాకముందే కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించి, పలు చిత్రాల్లో తన యాక్షన్ స్టంట్స్ స్వయంగా ప్రదర్శించారు.క్రికెట్ పట్ల మక్కువతో పలు సేవా కార్యక్రమాల నిధి సేకరణ కోసం నిర్వహించిన మ్యాచ్‌లలో పాల్గొన్నారు.వ్యక్తిగతంగా ఎంతో సౌమ్యుడైన సుమన్, నిరుపేదలకు సహాయం చేస్తూ పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారు.ప్రముఖ నటుడు సుమన్ కి సంబంధించిన ప్రతి సినిమా షూటింగ్ విషయాలు తెలుసుకొని అభిమానులకు తెలియజేయటం నాయొక్క దినచర్యగా బి. బాలరాజు పేర్కొన్నారు. సుమన్‌తో దిగిన ఫోటోలను షేర్ చేస్తూ, ఆయన పట్ల ఉన్న గాఢమైన అభిమానాన్ని సోషల్ మీడియా ద్వారా వ్యక్తం చేశారు.ఏ హీరో కూడా తన అభిమానులను ఇంతగా అభిమానించడం తాము చూడలేదని, అభిమానుల పట్ల సుమన్ ఎంతో ప్రేమానురాగాలు చూపిస్తారని కొనియాడారు. సుమన్ అభిమానులుగా ఉండటం పూర్వజన్మల పుణ్యఫలంగా భావిస్తున్నట్లు తెలిపారు.

సుమన్ , వారి కుటుంబ సభ్యులు దేవుని దయతో ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని ఆకాక్షించారు.ఈ పేజీ నిర్వహణలో తనకు ఎంతో సహాయపడుతూ, ఎప్పటికప్పుడు తగిన సలహాలు మరియు సూచనలు అందిస్తున్న నంద్యాల శ్రీనివాసులు కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, అలాగే సహకరిస్తున్న అభిమానులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# వికారాబాద్‌కు కొత్త రాజకీయ మ్యాప్!

**డీలిమిటేషన్‌లో 4 నుంచి 6 అసెంబ్లీ సీట్లా?**

**వికారాబాద్ రెండుగా విడితే పూడూర్ ఎటు? నవాబ్‌పేట్ ఎటు?**

**చెవెళ్ల–పరిగి–వికారాబాద్ సరిహద్దుల్లో భారీ మార్పులపై చర్చ**

**SC సీటు కొనసాగుతుందా?**

**కొత్తగా మరో SC సీటు వస్తుందా?**

**ST రిజర్వేషన్‌కూ అవకాశముందా?**

**జనాభా లెక్కలే కీలకం**

**119 నుంచి 179/182కు అసెంబ్లీ పెంపుపై అంచనాలు**

**17 నుంచి 26కు లోక్‌సభ స్థానాల పెంపుపై రాజకీయ చర్చ**

**వికారాబాద్ ఆగస్టు 28 (వుదయం బ్యూరో)**

తెలంగాణలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య పెరగవచ్చన్న చర్చ నేపథ్యంలో వికారాబాద్ జిల్లా రాజకీయ పటంపై ఊహాగానాలు ఊపందుకున్నాయి. జిల్లాలో ప్రస్తుతం పరిగి, వికారాబాద్ (SC), తాండూరు, కొడంగల్ నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. 2026 ఆగస్టు 27 నాటికి వికారాబాద్ జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో కూడా ఇదే నాలుగు నియోజకవర్గాలు నమోదై ఉన్నాయి.అయితే కొత్త డీలిమిటేషన్‌లో జిల్లాకు అదనపు అసెంబ్లీ స్థానాలు వస్తే ప్రస్తుత నియోజకవర్గాల మండలాల కూర్పు తప్పనిసరిగా మారాల్సిన అవసరం ఉంటుంది. ఇక్కడే నవాబ్‌పేట్, పూడూర్, పరిగి, వికారాబాద్ ప్రాంతాల మధ్య భవిష్యత్ రాజకీయ సమీకరణాలపై అసలు ప్రశ్న మొదలవుతోంది.నమూనా-1: వికారాబాద్ ప్రస్తుత పరిధిని రెండుగా విభజించడం వికారాబాద్ నియోజకవర్గంలోని ఆరు మండలాలను జనాభా, భౌగోళిక అనుసంధానం ఆధారంగా రెండు భాగాలుగా విభజించే పరిస్థితి వస్తే ఒక వైపు:వికారాబాద్-ధారూర్-బంట్వారం-కోటేపల్లిఅందువల్ల వికారాబాద్‌లో కొత్త సీటు సృష్టించాలంటే చెవెళ్ల, పరిగి నియోజకవర్గాల పరిధుల్లో కూడా మార్పులు రావచ్చు.

**అప్పుడు:**

నవాబ్‌పేట్ కొత్త వికారాబాద్ ప్రాంతంతో అనుసంధానం అయ్యే అవకాశం

అని పూర్తిగా కొట్టిపారేయలేం.

కానీ ఇది జరగాలంటే చెవెళ్ల నియోజకవర్గం పునర్వ్యవస్థీకరణ కూడా జరగాలి.

పూడూర్ విషయంలో పరిస్థితి భిన్నం

పూడూర్ ప్రస్తుతం పరిగి అసెంబ్లీ నియోజకవర్గంలోనే ఉంది. 2023 అధికారిక గెజిట్ దీనిని స్పష్టంగా నిర్ధారిస్తోంది.

కాబట్టి వికారాబాద్ నియోజకవర్గం రెండుగా విడిపోయినప్పుడు:

పూడూర్ వెంటనే వికారాబాద్‌లోకి వస్తుందిఅని చెప్పడం కూడా సరైంది కాదు.అయితే కొత్తగా ఏర్పడే నియోజకవర్గాల జనాభా సమతుల్యత కోసం పరిగి నియోజకవర్గాన్ని కూడా పునర్వ్యవస్థీకరిస్తే పూడూర్‌ను వికారాబాద్ వైపు ఉన్న కొత్త నియోజకవర్గంలోకలిపే అవకాశం ఏర్పడవచ్చు.

ఇది భౌగోళికంగా పూర్తిగా అసాధ్యమైన ప్రతిపాదన కాదు. కానీ దానికి అధికారిక డీలిమిటేషన్ మ్యాప్ అవసరం.

**అసలు ప్రశ్న: పూడూర్ ఎటు వెళ్లే అవకాశం ఎక్కువ?**

ప్రస్తుత మ్యాప్‌ను మాత్రమే చూస్తే పూడూర్‌కు పరిగితో ఉన్న ప్రస్తుత అనుసంధానం చాలా బలంగా ఉంది.

**అప్పుడు:**

నవాబ్‌పేట్ + వికారాబాద్ పరిసర ప్రాంతాలు

కలిసి కొత్త నియోజకవర్గం ఏర్పడే అవకాశం ఉంటుంది.

కానీ దీనికి చెవెళ్ల నియోజకవర్గంలో కూడా పెద్ద మార్పు అవసరం.

**మరి ఏది ఎక్కువ అవకాశం?**

ప్రస్తుత అధికారిక మ్యాప్‌ను మాత్రమే ఆధారంగా తీసుకుంటే నా పరిశీలనలో: పూడూర్‌ను వికారాబాద్‌లోకి తీసుకురావడం కంటే, పరిగి ప్రాంతంలోనే పూడూర్‌కు కొత్త సమీకరణం ఏర్పడే అవకాశం సహజంగా కనిపిస్తోంది.

**అదే సమయంలో:**

నవాబ్‌పేట్‌ను వికారాబాద్ వైపు తీసుకురావడం భౌగోళికంగా సాధ్యమైనా, అది చెవెళ్ల నియోజకవర్గం పునర్వ్యవస్థీకరణపై ఆధారపడి ఉంటుంది.

అంటే రెండు విషయాలు వేరు:




పూడూర్ ☐ పరిగి వ్యవస్థలో ఉన్న ప్రాంతం

నవాబ్‌పేట్ ☐ చెవెళ్ల వ్యవస్థలో ఉన్న ప్రాంతం

ఇది గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం.

వికారాబాద్‌కు 2 కొత్త సీట్లు వస్తే మా ప్రాథమిక పరిశోధనా నమూనా

డీలిమిటేషన్‌లో జిల్లాకు ఆరు అసెంబ్లీ స్థానాలు కేటాయించే పరిస్థితి వస్తుందని ఊహిస్తే, ప్రస్తుత మండలాలను బట్టి ఒక సాధ్యమైన పరిశోధనా నమూనా ఇలా ఉండొచ్చు:

1. వికారాబాద్ కేంద్రం
2. వికారాబాద్ తూర్పు/దక్షిణ ప్రాంతాల కొత్త నియోజకవర్గం
3. పరిగి కేంద్రం
4. పూడూర్-దోమ-కుల్కచర్ల వైపు కొత్త నియోజకవర్గం
5. తాండూరు కేంద్రం
6. కొడంగల్ కేంద్రం

ఇది ఒక నమూనా మాత్రమే.

మరో మోడల్‌లో:

నవాబ్‌పేట్‌ను చెవెళ్ల నుంచి విడదీసి వికారాబాద్ వైపు కొత్త నియోజకవర్గంలో కలపడం

కూడా పరిశీలనలోకి రావచ్చు.

SC-ST విషయంలో తుది నిర్ధారణ

ప్రస్తుతం అధికారికంగా:

వికారాబాద్ — SC

చెవెళ్ల — SC

అనే రెండు రిజర్వుడ్ స్థానాలు ఈ ప్రాంతానికి సంబంధించిన ప్రస్తుత ఎన్నికల మ్యాప్‌లో ఉన్నాయి.

వికారాబాద్ జిల్లాలో కొత్త సీట్లు ఏర్పడితే వాటిలో ఒకటి SCగా ఉండే అవకాశం ఉందా? — ఉంది.ST సీటు వచ్చే అవకాశముందా? — పూర్తిగా కొట్టిపారేయలేం, కానీ ప్రస్తుత భౌగోళిక-జనాభా నిర్మాణం ఆధారంగా అది బలమైన అంచనా కాదు.

అయితే SC/ST రిజర్వేషన్ తుది నిర్ణయం మొత్తం రాష్ట్రంలోని జనాభా పంపిణీ, కొత్త నియోజకవర్గాల మ్యాప్, రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియపై ఆధారపడి ఉంటుంది. డీలిమిటేషన్ కమిషన్ అధికారికంగా నిర్ణయించిన తర్వాతే ఖచ్చితంగా తెలుస్తుంది.

కొత్త డీలిమిటేషన్‌లో ఈ సరిహద్దులు మార్చవచ్చా? — అవును.

నవాబ్‌పేట్‌ను వికారాబాద్ వైపు కొత్త నియోజకవర్గంలో కలపడం సాధ్యమా? — సిద్ధాంతపరంగా అవును.

పూడూర్‌ను వికారాబాద్ వైపు కొత్త నియోజకవర్గంలో కలపడం సాధ్యమా? — అవును, కానీ పరిగి సరిహద్దును కూడా మార్చాల్సి ఉంటుంది.

ఏది ఖచ్చితంగా జరుగుతుంది? — అధికారిక డీలిమిటేషన్ డ్రాఫ్ట్ వచ్చే వరకు చెప్పలేం.ప్రస్తుతం 2026 ఆగస్టు 27 నాటికి జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో వికారాబాద్ జిల్లాకు నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలే ఉన్నాయి; కొత్త ఆరు నియోజకవర్గాల అధికారిక మ్యాప్ లేదా మండలాల వారీ డ్రాఫ్ట్ అందుబాటులో లేదు.నిజానికి బలమైన ఇన్వెస్టిగేషన్ పాయింట్ ఇదే: వికారాబాద్ జిల్లా ఆరు నియోజకవర్గాలుగా మారే పరిస్థితి వస్తే అసలు పోటీ కొత్త సీట్ల సంఖ్యపై మాత్రమే కాదు — పూడూర్‌ను ఎవరు తీసుకుంటారు? నవాబ్‌పేట్ ఏ వైపు వెళ్తుంది? ప్రస్తుత రెండు SC స్థానాల్లో ఏది కొనసాగుతుంది? కొత్తగా ఏర్పడే స్థానానికి ఏ రిజర్వేషన్ వస్తుంది? అన్న దానిపైనే ఉంటుంది.

ఎం రవీందర్, సీనియర్ జర్నలిస్ట్

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ



**దౌల్తాబాద్, ఆగస్టు 28 (వుదయం):**

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వేడుకలను మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో ప్రజలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా అక్కాచెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలు కట్టి, వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.సోదరులు సైతం తమ అక్కాచెల్లెళ్లకు బహుమతులు అందించి, జీవితాంతం వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. రాఖీ పండుగ సందర్భంగా గ్రామంలో సందడి నెలకొంది. కుటుంబ సభ్యులు ఒకచోట చేరడంతో పండుగ వాతావరణం కనిపించింది. అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమానురాగాలను మరింత పెంపొందించేలా రాఖీ పౌర్ణమి వేడుకలు సాగాయి.

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్



**నారాయణఖేడ్ ఆగస్ట్ 28(వుదయం)**



అన్నాచెల్లెళ్ల ఆత్మీయతకు, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను నారాయణఖేడ్ పట్టణంలో ఘనంగా తమ తమ అదపాచులతో కలిసి కుటుంబ సభ్యులు ఘనంగా పండగను నిర్వహించారు. కుటుంబ సభ్యులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని, ఆత్మీయంగా పండుగను జరుపుకున్నారు. పరస్పరం స్వీట్లు పంచుకొని రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. రక్షాబంధన్ పండుగ అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ల మధ్య ఉన్న పవిత్రమైన ప్రేమానుబంధాలకు ప్రతీక విస్తారు. రాఖీ కట్టడం ద్వారా సోదరసోదరీమణుల మధ్య ఉన్న ఆప్యాయత, అనురాగం మరింత బలపడుతుంది.కుటుంబ సభ్యులందరూ కలిసి పండుగలను జరుపుకోవడం ద్వారా కుటుంబ బంధాలు మరింత బలపడతాయి.రక్షాబంధన్ వంటి పండుగలు ప్రేమ, ఆప్యాయత, సోదరభావాన్ని పెంపొందిస్తాయి.ప్రతి ఒక్కరూ తమ సోదరసోదరీమణుల పట్ల ప్రేమ, గౌరవం, బాధ్యతతో మెలగాలి.

# హరీశ్ రావుకు రాఖీ కట్టిన సింధు ఆదర్శ్ రెడ్డి

**వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (ఆగస్టు 28)**



రాఖీ పౌర్ణమి సందర్భంగా భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి మాజీ మంత్రి, శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు నివాసానికి వెళ్లి ఆయనకు రాఖీ కట్టారు. అనంతరం హరీశ్ రావు ఆశీస్సులు తీసుకున్నారు. అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగను జరుపుకున్నారు. హరీశ్ రావు సింధు ఆదర్శ్ రెడ్డికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు.

# సోదరీమణులతో రాఖీ సంబరాల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి



**వెల్దండ ఆగస్టు 28 (వు దయం )**

రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ఆయన సోదరీమణులు యశోదమ్మ మరియు రామేశ్వరమ్మలు రాఖీలు కట్టి, ఆప్యాయంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గంలోని సోదరీమణులందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. సోదర-సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధాలకు ప్రతీకగా నిలిచే ఈ పవిత్ర పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, ఐక్యత, సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు.అనంతరం సోదరీమణుల ఆశీస్సులు స్వీకరించిన ఎమ్మెల్యే ప్రతి సోదరి సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని మనస్పూర్తిగా కోరుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మాధవి, కుమారుడు కృష్ణవంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

**కోరుట్ల ఆగస్టు 25 (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ వసంత తిరుమల అధ్యక్షతన నిర్వహించారు ఇట్టి సమావేశంలో కౌన్సిల్ ముందుంచిన 8 అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారు ఇట్టి సమావేశంలో పట్టణంలోని అన్ని వార్డుల్లో మురికి కాలువలను శుభ్రం చేయుటకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ వర్షాల వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్ని వార్డుల వార్డు సభ్యులందరూ కోరారు అనంతరం చైర్‌పర్సన్ తిరుమల వసంత మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యులందరూ ప్రస్తుత వర్షాకాల దృష్ట్యా అన్ని వార్డులలో మురికి కాలువల శుభ్రం చేయాలని పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వి రాఘవేంద్ర వైస్ చైర్మన్ మహమ్మద్ షహీద్ అన్ని వార్డుల కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు డివై ఈఈ మేనేజర్ టీపీఓ ఏఈ జేఏఓ ఆర్ఓ ఎస్ఐ తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు



# ఎస్ఐఆర్ ప్రక్రియ, యూనిఫాం కుట్టు పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి

**కామారెడ్డి, ఆగస్టు 28 (వుదయం ప్రతినిధి):-**

మాచారెడ్డి మండలం లచ్చాపేట గ్రామంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి శుక్రవారం పరిశీలించారు. ఎస్ఐఆర్ హియరింగ్ ప్రక్రియలో భాగంగా అందుతున్న దరఖాస్తులు, ధృవపత్రాల పరిశీలన, సంబంధిత రికార్డులను పరిశీలించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు కొనసాగకుండా నిబంధనల ప్రకారం పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. హియరింగ్‌కు హాజరయ్యే ఓటర్లకు అవసరమైన సమాచారం, సహకారం అందించాలని తెలిపారు. అనంతరం లచ్చాపేట గ్రామంలో విద్యార్థుల యూనిఫాం కుట్టు పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా యూనిఫాంలను నాణ్యతతో కుట్టాలని, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి దశను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. యూనిఫాం కుట్టు పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ, విద్యార్థులకు సకాలంలో యూనిఫాంలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సరళ, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కబ్జాకు గురైన చెరువును సర్వే చేయాలి

**తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన**

**జన్నారం,ఆగస్ట్ 28 (వుదయం విలేఖరి)**

జన్నారం మండలం రేండ్లగూడ గ్రామంలో కబ్జాకు గురైన అల్లం వారి కుంటను సర్వే చేయాలని కోరుతూ కొందరు గ్రామస్తులు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేండ్లగూడ గ్రామంలోని సర్వే నెంబర్ 160,161 లో ఉన్న దాదాపు 24 ఎకరాల అల్లం వారి కుంట కబ్జాకు గురైందని,గత కొన్ని రోజులుగా రెవెన్యూ మరియు ఇరిగేషన్ అధికారులకు తెలియజేసినా పట్టించుకోకపోవడంతో కలెక్టర్ కు ఫిర్యాదు చేశామన్నారు. కబ్జాకు గురైన చెరువును సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని కలెక్టర్ ఆదేశించినా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు.కబ్జాకు గురైన కుంటను వెంటనే సర్వే చేసి



హద్దులు నిర్ణయించి,కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సముద్రాల శంకర్, దాసరి తిరుపతి, అల్లం సాంబయ్య, ఆకుల మధు, దస్తగిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన రక్షా బంధన్ వేడుకలు

**దండేపల్లి: ఆగష్టు 28 (వుదయం విలేకరి)**

మండలంలోని అన్ని గ్రామాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు అన్నాచెల్లెళ్లు,అక్కాతమ్ముళ్ల మధ్య అపారమైన ప్రేమానురాగాలకు,రక్షణ బంధానికి ప్రతీకగా జరుపుకునే పవిత్రమైన పండుగే రాఖీ పౌర్ణమి (రక్షాబంధన్).రాఖీ పండుగ విశిష్టతరక్షణ బంధం: 'రక్ష' అంటే రక్షణ, 'బంధన్' అంటే బంధం అని అర్థం.సోదరి తన అన్నయ్య లేదా తమ్ముడి క్షేమాన్ని,ఉన్నతిని కోరుతూ అతడి చేతికి రాఖీ కడుతుంది.సోదరుడు తన సోదరికి జీవితాంతం అండగా ఉంటానని,కష్టాల నుంచి రక్షణ కల్పిస్తానని వాగ్దానం చేస్తూ బహుమతులు ఇస్తాడు హిందూ కాలమానం ప్రకారం ప్రతిఏటా శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున ఈ పండుగను ఘనంగా నిర్వహిస్తారు ప్రస్తుత ఉరుకులు పరుగుల జీవితంలో తగ్గిపోతున్న మానవ సంబంధాలను, ఆప్యాయతలను ఈ పండుగ మళ్లీ గుర్తుచేసి కుటుంబ సభ్యులను ఒక్కచోట చేర్చుతుంది ఈ బంధం కేవలం రక్తసం



బంధాలకే పరిమితం కాకుండా,ఆత్మీయులు మరియు సమాజంలో రక్షణ కల్పించే ప్రతి ఒక్కరితోనూ పంచుకునే సద్భావనగా నిలుస్తుంది.

## దండేపల్లిలో యజ్ఞోపవీత ధారణ వేడుకలు

**దండేపల్లి:ఆగష్టు 28 (వుదయం విలేకరి)**

నూలు పౌర్ణమి,జంధ్యాల పౌర్ణమిని పురస్కరించుకోని దండేపల్లిలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్థానిక మార్కెండెస్వామి ఆలయంలో శుక్రవారం పద్మశాలి కులస్థులకు ఆలయ పురోహితుడు కిషన్ అధ్వర్యంలో యజ్ఞోపవీత ధారణ చేశారు.అనంతరం యజ్ఞోపవీత ధారణ చేసి, జప అర్చనాదులను నిర్వహించారు. యజ్ఞోపవీత సాక్షాత్తూ గాయత్రిదేనికి ప్రతీక పదను పవిత్రమైన యజ్ఞోపవీతధారణ వల్ల జ్ఞానా బుద్ధి కలుగుతుందన్నారు. అనంతరం గాయిత్రి మంత్రోచ్చరణ నడుపు పద్మశాలిలు సామూహిక యజ్ఞోపవీత ధారణ



(జంధ్యాలు)వేసుకున్నారు. అనంతరం ఆలయంలో మార్కెండేయస్వామి దర్శించుకోని శ్రావణ మాస పౌరమి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు

## అందాలను గౌరవిద్దాం...

**జగిత్యాల ఆగస్టు (శ్రీనివాస్ వుదయం ప్రతినిధి)**

సమాజంలో బంధాలు పలు సందర్భాల్లో దుర్వినియోగం అవుతున్నాయి నేటి సమాజంలో తల్లిదండ్రుల గురువుల భార్యాభర్తల బంధాలు పలు రకాల కారణాలతో కరువైపోతున్నాయి తల్లి దండ్రుల బంధాలను పిల్లలు దుర్వినియోగం చేసుకుంటున్నారు విద్యార్థులు గురువులతో ఉండే అనుబంధాలను అర్థం చేసుకోవడం లేదు పవిత్రంగా ఉండాల్సిన భార్యాభర్తల బంధాలు పలు రకాల కారణాలతో కరువైపోతున్నాయి

**కన్నవారి బంధాలు**

తమ పిల్లలకు ఏ లోటు రాకూడదని తల్లిదండ్రులు ఇచ్చే స్వేచ్ఛను పిల్లలు దుర్వినియోగం చేస్తున్నారు సెల్ ఫోన్ కొనివ్వలేదని తమ అవసరాలకు డబ్బులు ఇవ్వలేదని ఇలాంటి చిన్న చిన్న కారణాలతోనే తల్లిదండ్రులను హత మారుస్తున్నారు పాకెట్ మనీ కింద ఇచ్చిన సొమ్మును అబద్ధాలతో తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తూ ధూమపానం మద్యపానం గంజాయి వంటి వాటిని వినియోగిస్తున్న వారలా ఉంటున్నారు తమ తల్లిదండ్రులు ఏదో చిన్న చిన్న ఉపాధి పనులు చిరుద్యోగాలు చేస్తూ తమ సరదాలు సంతోషాలను కూడా పక్కనపెట్టి పిల్లలే తమలోకమని వారికి అవసరమైన స్వేచ్ఛను ఇస్తున్నారని కన్నవారి నిజాయితీని ప్రేమను కష్టాన్ని పిల్లలు గ్రహించాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు ఇక వృద్ధాప్యంలో పలువురి పిల్లలు వారిని పోషించడం లేదు నివాసం నుంచి గెంటి వేయడం వంటి ఘటనలు చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తుంది

**గురు శిష్యుల బంధాలు**

గురు శిష్యుల బంధాలకు నేటి కాలంలో బిటలు వారినట్లు జరుగుతున్న సంఘటనలు రుజువు చేస్తున్నాయి విద్యార్థులు స్నేహపూర్వంగా ఉంటూ బోధన సాధించాలని ప్రభుత్వం విద్యార్థులను దండించడాన్ని నిషేధిస్తూ చట్టం తెచ్చింది దండించకుండా గురువులు ఇచ్చే స్వేచ్ఛను కూడా విద్యార్థులు అర్థం చేసుకోకుండా దుర్వినియోగంకు పాల్పడుతున్నారు పాఠాలు సరిగా చదువుకోవాలని గట్టిగా మందలిస్తే ఉపాధ్యాయులు తమను కొట్టారని తల్లిదండ్రులకు అబద్దాలు చెప్పి ఉపాధ్యాయుల పైకి వారిని ఉసిగొలుపుతున్న ఘటనలు ఉంటున్నాయి ఇటీవల కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని నాగార్జున స్కూల్ లో ప్రిన్సిపాల్ రూప రెడ్డి హత్య ఘటన అత్యంత దారుణం కాగా విద్యాబుద్ధులు



నేర్పిన గురువుల విద్యాబుద్ధులు నేర్పిన గురువులను అతి దారుణంగా హ త మార్చిన విద్యార్థుల ప్రవర్తన సామాజిక మాధ్యమాల్లోనే హల్చల్ చేస్తూ కరువవుతున్న గురు శిష్యుల బంధాలను గుర్తు చేస్తారని కాగా విశాఖపట్నం ఎల్ కె జి విద్యార్థిని ఓ ఉపాధ్యాయిని హోంవర్క్ చేయలేదని బట్టలు విప్పి చెంప పైన కొట్టగానే ఆ విద్యార్థిని మరణించిన విషయంలో సైతం అత్యంత పాషవికంగా తల్లిదండ్రులకు అనిపిస్తుందని సామాజిక మాధ్యమాల్లో వార్తలు వస్తున్నాయి గురువులకు సైతం ఈ దుర్ఘటన గుణపాఠం అవుతుందని ఆశిద్దాం

**కరువవుతున్న భార్యాభర్తల బంధాలు**

పవిత్రంగా ఉండాల్సిన భార్యాభర్తల మధ్య అందాలు పలు రకాల కారణాలతో కరువైపోతున్నాయి నిజాయితీగా ఒకరు సెల్ఫోన్ మరొకరు చూడలేని పరిస్థితులు దాపురిస్తున్నాయి సామాజిక హోదా పేరుతో పరిస్థితికి మించిన స్వేచ్ఛతో ఒకరికి తెలియకుండా మరొకరు ఇతరులతో నేరపే అసాంఘిక సంబంధాల వల్ల కొన్ని సందర్భాల్లో అఘాయిత్యాలకు హత్యలకు దారితీస్తున్న సంఘటనలు జరుగుతున్నాయి బాధితులకు రక్షణ కల్పించే వరకట్నం వేధింపులు ఫోక్స్ అట్రాసిటీ సహా చట్టం వంటి వాటిని కొందరు కొన్ని సందర్భాల్లో దుర్వినియోగం చేస్తున్నారు

**నైతిక విలువలు అవసరం**

**హరి అశోక్ కుమార్ సామాజిక విశ్లేషకులు**

చిన్ననాటి నుంచి ఇంట్లో పాఠశాలల్లో పిల్లలకు నైతిక విలువలు నేర్పించాలి ఆ బయట ఉన్నారు అప్పుడే చక్కటి వ్యక్తిత్వంతో కూడిన భావి భారత పౌరులవుతారు రేపు మా పరిస్థి కూడా అంతేనని భావిస్తున్న

కన్నవారికి పిల్లలు వృద్ధాప్యంలో సంరక్షిస్తుండాలి భార్య భర్తలు తమ పవిత్ర బంధాన్ని పదిల పట్టుకుంటేనే సంసారం సాగరం సంతోషంగా ఈదగలుగుతారు అప్పుడే ఆదర్శ సమాజానికి అంకురార్పణ జరుగుతుంది అన్యోన్యంగా ఉండాలని పరస్పరం గౌరవం నమ్మకం ముఖ్యం.

## ఆరో రోజుకు చేరిన నిరాహార దీక్ష

**జన్నారం,ఆగస్ట్ 28 (వుదయం విలేఖరి)**

ఇసుక రావాలి, టైగర్ జోన్ పోవాలి, నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణం చేపట్టాలంటూ సామాజిక పోరాట సమితి మండల కన్వీనర్ శ్రీరాముల భూమా చారి చేస్తున్న దీక్ష శుక్రవారానికి 6వ రోజుకు చేరింది.టైగర్ జోన్ రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని, ఎకో సెన్సిటివ్ జోన్ ను ఎత్తివేయాలని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు చేపట్టిన ఈ రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని మండల ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నేతలు సందర్శించి సంఘీభావం తెలిపారు.టైగర్ జోన్ రద్దు కొరకు ఎల్లవేళలా తాము ఈ పోరాటానికి సహకారంగా ఉంటామని, దేనికైనా సిద్ధమని వారు తెలిపారు.టైగర్ జోన్ వల్ల ప్రజలకు కలిగే ఇబ్బందులు నానాటికీ పెరిగిపోతున్నాయని, ఆందోళన ఉధృతం చేస్తామని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు అద్దగూరి భూమన్న, కుకటుకారి బుచ్చయ్య, గుర్రం మురళి, నాయని లచ్చన్న, కొండపల్లి సహదేవ్, పిట్టల రాజారావు, ఎన్ సత్తన్న,పి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఘనంగా "రక్షాబంధన్" వేడుకలు

**కామారెడ్డి, ఆగస్టు 28 (వుదయం ప్రతినిధి):-**

సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయతలకు చిహ్నంగా నిలిచే రాఖీ పండుగను కామారెడ్డి జిల్లాలో ప్రజలంతా శుక్రవారం ఆనందోత్సవాల మధ్య వైభవంగా జరుపుకున్నారు. ప్రతి ఇంట్లో సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి ఆప్యాయతను చాటారు. యువతులు, మహిళల సందడితో ఇండ్లలో పండుగ వాతావరణం నెలకొంది. రాఖీలు కట్టిన అనంతరం తమ సోదరులకు మిఠాయిలను తినిపించారు.



## టేకు చెట్ల నరికివేత.. గుడికి రక్షణ కరువు!

**హాజీపూర్, ఆగస్టు 28 (వుదయం ప్రతినిధి):**

ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రజా అవసరాల కోసం గుడులు, బడులు, ప్రభుత్వ స్థలాల పరిసరాల్లో నాటిన మొక్కలకు రక్షణ లేకుండా పోతోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ దుబ్బపల్లి ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో నాటిన టేకు చెట్లు వరుసగా కనుమరుగవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఆలయానికి దక్షిణ వైపున ఉన్న ప్రహరీకి ఆనుకుని సుమారు ఐదేళ్ల క్రితం ఈజీఎస్ ఆధ్వర్యంలో దాదాపు 25 టేకు మొక్కలను నాటినట్లు స్థానికులు తెలిపారు. ప్రస్తుతం వాటిలో 13 చెట్లు మాత్రమే మిగిలాయని పేర్కొన్నారు. చెట్లు ఏపుగా పెరిగి కలపకు ఉపయోగపడే స్థాయికి చేరుకోవడంతో కొందరు వ్యక్తులు రాత్రివేళల్లో చెట్లను నరికివేస్తున్నారని సమీప ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇదిలా ఉండగా, శుక్రవారం కూడా ఓ వ్యక్తి ఆలయ సమీపంలో ఏపుగా పెరిగిన టేకు చెట్టును నరికేందుకు ప్రయత్నించగా, అక్కడికి చేరుకున్న మున్సిపల్ సిబ్బంది అడ్డుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా చెట్టు నరికే వ్యక్తికి, మున్సిపల్ సిబ్బందికి మధ్య వాగ్వాదం జరిగినట్లు సమాచారం. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కూడా చెట్ల నరికివేతపై సంబంధిత వ్యక్తిని ప్రశ్నించడంతో ఇరువర్గాల మధ్య వివాదం చోటుచేసుకున్నట్లు తెలిసింది.

ఆలయ పరిసరాల్లో ఇప్పటికే పలుమార్లు చెట్లు నరికివేశారని, ముఖ్యంగా ఆలయానికి దక్షిణ వైపున ఉన్న వ్యక్తి పలుచెట్లను నరికివేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిధులతో నాటిన చెట్లను సంరక్షించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉన్నప్పటికీ, రక్షణ చర్యలు లేకపోవడంపై వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చెట్ల నరికివేతపై సమగ్ర విచారణ చేపట్టి, ప్రభుత్వ ఆధీనంలోని చెట్లను అక్రమంగా నరికివేసే వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే ఆలయ పరిసరాల్లో మిగిలిన టేకు చెట్లకు రక్షణ కల్పించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కార్పొరేషన్, అటవీ శాఖ అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.





## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన గడ్డం ఇందుప్రియ

**కామారెడ్డి, వుదయం ప్రతినిధి:-**

రాఖీ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టి, రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షా బంధన్ పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి కి రాఖీ కట్టడం ఎంతో ఆనందంగా ఉందని గడ్డం ఇందుప్రియ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గడ్డం ఇందుప్రియకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాఖీ పండుగ సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయతలను మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు.



## గూడెం ఆలయంలో భక్తుల సందడి

**దండేపల్లి ఆగష్టు 28 (వుదయం విలేకరి)**

దండేపల్లి మండలం గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం భక్తుల సందడితో కిటకిటలాడింది శుక్రవారం శ్రావణ పౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు ఈ సందర్భంగా దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రావణ రాఖీ పౌర్ణమి కావడంతో ఆలయం ప్రాంగణంలో శశికళ కళ్యాణ యక్షగానం ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ఇఒ సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.



## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డికి రాఖీ కట్టిన సోదరి

**కామారెడ్డి, ఆగస్టు 28 (వుదయం ప్రతినిధి):-**

రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డికి ఆయన సోదరి ప్రేమాభిమానాలతో రాఖీ కట్టారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఆయనకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ సందర్భంగా సోదరసోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయతలు మరింత బలపడాలని కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు. గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తన సోదరి ఆశీస్సులు స్వీకరించి, కుటుంబ సభ్యులతో కలిసి రాఖీ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొని రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## చింతగూడ బీట్ లో వృక్ష బంధన్ వేడుకలు



**జన్నారం,ఆగస్ట్ 28 (వుదయం విలేఖరి)**

జన్నారం,ఇందనపల్లి రేంజ్ పరిధిలో వృక్ష బంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.శుక్రవారం రోజున రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని జన్నారం రేంజ్ అధికారి బాబా ఖాదర్ వలీ చింతగూడెం బీట్ లోని చెట్లకు రాఖీలు కట్టి,చెట్ల ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృక్షాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మానవ జీవన మనుగడలో కూడా చెట్లు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి శంకర్,బీట్ అధికారి మంగ,బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

## 2027 జనాభా లెక్కల్లో బీసీ ఉపకులాలకు ప్రత్యేక కోడ్ లు చేర్చాలి

**జన్నారం, ఆగస్ట్ 28 (వుదయం విలేఖరి)**

2027లో నిర్వహించనున్న జనాభా లెక్కల్లో వెనుకబడిన తరగతుల (బీసీ) జనాభాను శాస్త్రీయంగా, పారదర్శకంగా నమోదు చేయడంతో పాటు ప్రతి బీసీ ఉపకులానికి ప్రత్యేక సబ్ క్యాస్ట్ కోడ్ కేటాయించాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు కోడూరి చంద్రయ్య డిమాండ్ చేశారు.దేశంలో బీసీ సమాజం అనేక ఉపకులాలుగా విభజించబడి ఉందని, ప్రతి ఉపకులం సామాజిక, ఆర్థిక, విద్యా, వృత్తి పరంగా ప్రత్యేక పరిస్థితులను ఎదుర్కొంటోందని తెలిపారు.సాధారణంగా బీసీ అనే ఒకే కోడ్ తో జనాభా వివరాలను నమోదు చేయడం వల్ల ఉపకులాల వాస్తవ జనాభా,వెనుకబాటుతనం, అవసరాలు స్పష్టంగా తెలియవని పేర్కొన్నారు.2027 జనాభా లెక్కల్లో కులం, బీసీ ఉపకులం, ఉపకులానికి ప్రత్యేక కోడ్ వంటి వివరాలను శాస్త్రీయ పద్ధతిలో నమోదు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం, జనగణన అధికార యంత్రాంగం తక్షణమే బీసీ సంఘాలు, మేధావులు, సామాజిక సంస్థలతో సంప్రదింపులు జరిపి బీసీ ఉపకులాలకు ప్రత్యేక కోడ్ ల రూపకల్పన చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ కాసెట్టి లక్ష్మణ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నర్సయ్య,మూల భాస్కర్



గౌడ్,మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ,మండల ముదిరాజ సంఘం ఉపాధ్యక్షుడు ఐలవేని రవి,ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంఢ్ర పురుషోత్తం,మండల పూసల సంఘం మాజీ అధ్యక్షుడు గుడ్ల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహాదేవ్ శర్మను పరామర్శ

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ధర్మపురి,ఆగస్ట్28(వుదయం ప్రతినిధి):**

ధర్మపురి ప్రెస్ క్లబ్ (ఐజెయు) అధ్యక్షుడు మహాదేవ్ శర్మను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరామర్శించారు.ఇటీవల గుండె పోటుకు గురైన మహాదేవ్ శర్మ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందా రు.అనంతరం ఆరోగ్యం కుదుట పడటంతో డిశ్చార్జి అయి ధర్మ పురిలోని తన నివాసానికి చేరుకున్నారు.ఈ విషయం తెలుసుకున్న మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆయన నివాసానికి వెళ్లి మహాదేవ్ శర్మను ప్రత్యక్షంగా కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.వైద్యు లు సూచించిన మందులు క్రమం తప్పకుండా వాడుతూ పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.శర్మ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకో వాలని ఆకాంక్షిస్తూ,కుటుంబ సభ్యులకు



భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్,నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**లక్షెట్టిపేట, ఆగస్ట్ 28 (వుదయం న్యూస్):**

సబ్ స్టేషన్ పరిధిలో శనివారం, ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుందని విద్యుత్ ఏఈ గణేష్ శుక్రవారం తెలిపారు. 32/11 కేవీ సబ్ స్టేషన్ లో మరమ్మత్తు పనుల కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని ఉత్కూర్, మోదెల, గంపలపల్లి, ఇటిక్యాల లో ఉదయం 10:00 నుండి 5:00 వరకు కరెంటు సరఫరాలో తరచూ అంతరాయం ఉంటుందని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ వారికి సహకరించారని కోరారు.

## శ్రీకాంత్‌రెడ్డి నివాసంలో రాఖీ పౌర్ణమి వేడుకలు

**సోదరులకు రాఖీ కట్టిన గన్ను రమాదేవి**

**ఆదిలాబాద్, ఆగస్టు 28 (వుదయం ప్రతినిధి):**

రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి నివాసంలో శుక్రవారం రాఖీ పౌర్ణమి వేడుకలు కుటుంబ సభ్యుల మధ్య ఆత్మీయంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి సోదరి గన్ను రమాదేవి తన సోదరులు బోరంచు గంగారెడ్డి, బోరంచు ప్రశాంత్‌రెడ్డిలకు రాఖీ కట్టి సోదరాభిమానాన్ని చాటుకున్నారు.



## సీనియర్ సిటీజన్స్ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు

**జగిత్యాల ఆగస్టు 28 (వుదయం ప్రతినిధి)**



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు శుక్రవారం నిర్వహించారు 12 మంది నిరుపేద వృద్ధ మహిళలు అసోసియేషన్ ప్రతినిధులకు రాఖీలు కట్టగా అసోసియేషన్ నాయకులు వారి కుటుంబాలకు నూతన వస్త్రాలు అందజేశారు కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిసి హన్మంత్ రెడ్డి ఉపాధ్యక్షులు బొల్లం విజయ్ పూసాల అశోక్ రావు కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఎండి యాకూబ్ సత్యనారాయణ కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం ఎండి ఎక్బాల్ సయ్యద్ యూసుఫ్ బి రాజేశ్వర్ సింగం బాస్కర్ పుప్పాల నర్సింగరావు మానాల కిషన్ కుంటాల కిషన్ గంగం జలజ విజయలక్ష్మి పాల్గొన్నారు

# గరుడ సేవ..

**కోరుట్ల ఆగస్టు 28 (వుదయం ప్రతినిధి)**





కోరుట్ల పట్టణంలో కూడా అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ మాసం శుక్రవారం పౌర్ణమి సందర్భంగా గరుడసేవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారు గరుడ వాహనం పై పట్టణ పురవీధులకుండా భక్తులకు దర్శనం ఇవ్వడానికి వీల్ చేయగా మహిళలు మంగళారతులతో స్వామి వారికి స్వాగతం పలికి తమ భక్తుని చాటుకున్నారు నేటి గరుడసేవ కార్యక్రమానికి కైంకర్యాదాతగా పట్టణానికి చెందిన మచ్చ బుచ్చిరాజం కవితలు వ్యవహరించారు ఇట్టి గరుడ సేవా కార్యక్రమం ఆలయ అర్చకులు బిర్నంది నర్సింహచారి వైదిక నిర్వహణలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పట్టణ పురవీధుల గుండా సేవా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య మాజీ ధర్మకర్తలు నేటి శ్రీనివాస్ కటుకం దివాకర్ కోట గంగాధర్ గోడికె రాములు చిలువేరి విజయ్ కుమార్ చిట్యాల పద్మ ఆలయ ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు ఎప్పుడు?

**అనంతగిరి ఆగస్టు 28 వుదయం**

రాష్ట్రంలోని నిరుద్యోగ ఎస్సీ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన సబ్సిడీ రుణాల పథకం అనంతగిరి మండలంలో ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గత 2025–26 ఆర్థిక సంవత్సరానికి ఎస్సీ కార్పొరేషన్ రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక అమలుకు నోచుకోకుండా కాగితాలకే పరిమితమైందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొన్ని నెలల క్రితం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వివరాలను అనంతగిరి ఎంపీడీవో కార్యాలయంలో బ్యాంకు అధికారులు, సంబంధిత అధికారులు పరిశీలించినట్లు సమాచారం. అనంతరం క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి దరఖాస్తులను బ్యాంకులకు పంపినప్పటికీ, ఎంపికైన లబ్ధిదారులకు ప్రభుత్వం ఇప్పటివరకు యూనిట్లు మంజూరు చేయకపోవడంతో వారు నెలల తరబడి ఎదురు చూస్తున్నారని తెలుస్తోంది...

**ఎంపిక పూర్తయినా.. మంజూరు ఎప్పుడు?**

రుణాల కోసం దరఖాస్తు చేసి, పరిశీలన ప్రక్రియ పూర్తయినప్పటికీ యూనిట్ల మంజూరులో జాప్యం కొనసాగుతుండటంతో నిరుద్యోగ యువతలో నిరాశ నెలకొంది. స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఆశతో దరఖాస్తు చేసుకున్న తమకు ప్రభుత్వం త్వరగా యూనిట్లు మంజూరు చేసి రుణ సదుపాయం కల్పించాలని వారు కోరుతున్నారు.ఎస్సీ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఉన్న పథకం దరఖాస్తుల పరిశీలనకే పరిమితం కాకుండా, ఎంపికైన లబ్ధిదారులకు సకాలంలో యూనిట్లు మంజూరు చేసి పథకాన్ని అమలు చేయాలని లబ్ధిదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# కేసీఆర్ నగర్ వాసులకు కొత్త ఫాస్ట్‌ఫుడ్ సెంటర్

**వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (ఆగస్టు 28)**



రామచంద్రపురం మండలం తెల్లాపూర్ డివిజన్ కేసీఆర్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌ను గోపి ప్రారంభించారు. కేసీఆర్ నగర్‌లోని 87వ బ్లాక్ సమీపంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ.. వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా రుచికరమైన, నాణ్యమైన ఫాస్ట్‌ఫుడ్ అందించేందుకు సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంచి నాణ్యతతో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తామని, నాణ్యమైన ఫుడ్ కావాలనుకునే వారు తమ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌ను సందర్శించాలని కోరారు.

# మానవ సేవే మాధవ సేవ.. అన్నదానంతో చాటిన మైనారిటీ యువత




**నాగర్ కర్నూల్, ఆగస్టు 28 (వుదయం ప్రతినిధి):**

మహమ్మద్ ప్రవక్త జన్మదినం మీలాద్ ఉన్ నబీని పురస్కరించుకుని నాగర్‌కర్నూల్ ముస్లిం మైనారిటీ యువకుల ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.పట్టణంలోని వక్ఫ్ కాంప్లెక్స్ ముందు ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు హబీబ్ ఉర్ రహ్మాన్, కౌన్సిలర్ మహమ్మద్ నిజాం, సీనియర్ జర్నలిస్ట్ అహ్మదుల్లా ఖాన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువకులు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆదర్శంగా నిలవాలని సూచించారు. కుల మతాలకు అతీతంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన యువతను అభినందించారు. భూమిపై ఉన్న సకల జీవజాతులతో పాటు మానవులను మానవులుగా చూడడమే ప్రవక్త బోధించారన్నారు.

కులాలు, మతాలనే భేదాభిప్రాయాలు లేకుండా అందరినీ సమానంగా చూస్తూ సమాజ సేవే లక్ష్యంగా యువత ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు మహమ్మద్ నవాజ్, మహమ్మద్ నసీర్, మహమ్మద్ రియాజ్, మహమ్మద్ జునైద్, మహమ్మద్ మహమూద్, నవాబ్, మహమ్మద్ వాసిఫ్ తో పాటు ముస్లిం మైనారిటీ యువకులు, మత పెద్దలు, ముస్లిం సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.






# కేటీఆర్ తనయుడు హిమాన్షుకు రాఖీ కట్టిన ఇవాంక

**అశ్వారావుపేట ఆగస్టు 28 (వుదయం ప్రతినిధి)**

అశ్వారావుపేట యువజన విభాగం మాజీ నియోజకవర్గ అధ్యక్షులు మోటూరు మోహన్ కుమార్తె ఇవాంక, రక్షాబంధన్ పురస్కరించుకొని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మనవడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తనయుడు కల్వకుంట్ల హిమాన్షు రావుకు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఇవాంక హిమాన్షుకు రాఖీ కట్టి, స్వీట్లు తినిపించి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను కుటుంబ సభ్యుల సమక్షంలో ఆప్యాయంగా జరుపుకున్నారు. రాఖీ కట్టిన అనంతరం హిమాన్షు ఇవాంకకు శుభాకాంక్షలు తెలియజేసి, ఆమెకు ఆశీస్సులు అందించారు.



# రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు చెప్పిన గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్గొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 28**

నల్గొండ పట్టణ కేంద్రంలో గుత్తా సుఖేందర్ రెడ్డి గృహంలో

రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీస్ సోదరీమణులు గుత్తా సుఖేందర్ రెడ్డి రాఖీ కట్టి, రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో సోదరభావం, ప్రేమ, శాంతి, పరస్పర గౌరవం మరింత పెంపొందాలని ఆకాంక్షించారు. చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో శాంతి, ఆధ్యాత్మిక విలువలు, మానవతా భావాన్ని పెంపొందించేందుకు బ్రహ్మకుమారీస్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.



# భార్యపై కత్తితో భర్త దాడి

**అచ్చంపేటఆగస్టు28: (ఉదయం ప్రతినిధి )**

అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం వెంకటేశ్వర్ల బావి గ్రామం లో కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి తన భార్యపై కత్తితో దాడి చేయగా ఆమె తీవ్రంగా గాయపడింది. ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం వెంకటేశ్వర్ల బావి గ్రామంలో చోటుచేసుకుంది. ఎనుబోతుల శ్రీనివాసులు, రజితలు భార్యాభర్తలు. వీరి మధ్య మనస్పర్థలతో ఘర్షణకు దారితీసింది. ఈ క్రమంలో మద్యం మత్తులో అత్తగారింటికి వెళ్లిన శ్రీనివాసులు భార్యతో గొడవ పెట్టుకున్నాడు. తీవ్ర ఆగ్రహంతో ఆమెపై కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన రజితను స్థానికులు వెంటనే 102 వాహనం ద్వారా అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించినట్లు సమాచారం.



# సెప్టెంబర్ 2న బంజారా అర్చకుల ఆత్మీయ సమ్మేళనం

**అచ్చంపేటఆగస్టు28:(వుదయం ప్రతినిధి )**

తెలంగాణ రాష్ట్ర బంజారా అర్చక సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2, 2026 బుధవారం రోజున హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జరగనున్న బంజారా అర్చకుల ఆత్మీయ సమ్మేళనం కు హాజరు కావాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కు శుక్రవారం నాయకులు ఆహ్వానం అందజేశారు. అనంతరం ఆయన తొ కలిసి పోస్టర్ ను నాయకులు ఆవిష్కరించారు. 10 గంటలకు మహాభోగ్ బండార్ కార్యక్రమంతో ఈ సమ్మేళనం ప్రారంభం కానుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి బంజారా అర్చకులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత



**మధిర, ఆగస్టు 28, వుదయం ప్రతినిధి:**

మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లందులపాడుకు చెందిన తాళ్ళూరి కృష్ణ ,మరియమ్మ దంపతుల కుమారుడు జస్వంత్, ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం మాచినేని పాలెం గ్రామానికి చెందిన కాకాని జయరాజు – మణి దంపతుల కుమార్తె హేమలతల వివాహం మాచినేనిపాలెం గ్రామంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో బంధుమిత్రుల సమక్షంలో వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా మధిర మండలంలోని దెందుకూరు ఎస్ఆర్ కన్వెన్షన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత రామనాథం హాజరయ్యారు. వేడుకకు విచ్చేసిన ఆమెకు తాళ్ళూరి కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం వేదికపై ఉన్న నూతన వధూవరులు జస్వంత్ – హేమలతలను చైర్‌పర్సన్ ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూర్యదేవర కోటేశ్వరరావు,తాళ్లూరు రాధా కుమార్,వేల్పుల కొండయ్య,తాళ్లూరి కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నామ, కమల్ రాజ్

**మధిర, ఆగస్టు 28, వుదయం ప్రతినిధి:**



మధిర మండలం సిరిపురం గ్రామానికి చెందిన కొనకంచి ఫ్రాన్సిస్,మరియమ్మల కుమారుడు ప్రశాంత్ వివాహం తుళ్లూరు మండలానికి చెందిన ఈదులమూడి నాగరాజు ఏసుపాదం కుమార్తె ప్రసన్నతో సిరిపురం గ్రామంలోని ఆర్సీఎం చర్చిలో శుక్రవారం నాడు జరగగా ఈ వివాహ వేడుకల్లో బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఖమ్మం జడ్పీ మాజీ చైర్మన్, మధిర అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజుతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి నూతన వస్త్రాలను బహుకరించారు. అనంతరం బీ.ఆర్.యస్ పార్టీ మండల నాయకులు చావా వేణు నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహిళా నాయకత్వంలో అనంతగిరి అభివృద్ధి పథంలో ..

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి**

**అనంతగిరి ఆగస్టు 28 వుదయం**



రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని అనంతగిరి మండల ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి ప్రతి కుటుంబంలో సంతోషాలు, సౌభాగ్యాలు నింపాలని ఆకాంక్షించారు.కోదాడ నియోజకవర్గ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి ఒక మహిళా నాయకురాలిగా ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఆమె ఆశీస్సులు, సహకారంతో అనంతగిరి మండలం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.మహిళా నాయకత్వంలో మండలం మరింత అభివృద్ధి చెందాలని, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దీవెనలతో అనంతగిరి మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రాఖీ పౌర్ణమి ప్రతి ఇంటా ప్రేమానురాగాలు, ఐక్యత, ఆనందాన్ని నింపాలని ముస్కు శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# వాసవి మాతకు వైభవంగా చీరల అలంకరణ

**మధిర, ఆగస్టు 28, వుదయం ప్రతినిధి:**



శ్రావణమాసం మూడవ శుక్రవారం సందర్భంగా మధిర పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో వాసవి మాతకు వివిధ రంగుల చీరలతో ప్రత్యేక అలంకరణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ శ్రీనివాసులు శేషాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వివిధ రంగుల చీరలతో సుందరంగా అలంకరించిన వాసవి మాతను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయ కమిటీ సభ్యులు, మహిళా భక్తులు, వాసవి మాత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్వకుంట్ల హిమాన్షును కలిసిన అశ్వారావుపేట బీఆర్ఎస్ నాయకులు



**అశ్వారావుపేట ,ఆగస్టు 28 (వుదయం ప్రతినిధి):**

అశ్వారావుపేట మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం రక్షాబంధన్ పురస్కరించుకొని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మనవడు కేటీఆర్ తనయుడు హిమాన్షు ను హైదరాబాద్ తన నివాసంలో అభిమానపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా భద్రాచలం రాములవారి శాలువ,ప్రసాదం, జ్ఞాపిక ఇచ్చి కాసేపు ముచ్చటించారు.

ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట బీఆర్ఎస్ నాయకురాలు నాగ శేష పద్మ, 14వ వార్డు కౌన్సిలర్ ఉదయ జ్యోతి, డాక్టర్ ప్రసాద్, ఆరేపల్లి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.